విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 07, సెప్టెంబర్ 2024

## పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతిని పూజిద్దాం

**విశాలాంధ్ర - ఉరవకొండ:** భావి తరాలకు కాలుష్య రహిత సమాజాన్ని అందించేందుకు, పర్యావరణ పరిరక్షణకు ప్రజలు వినాయక చతుర్థికి మట్టి గణపతినే పూజించాలని, ఇది ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతని గవి మఠం ఉత్తరాధికారి కరిబసవ రాజేంద్ర స్వామి, ఉరవకొండ రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్‌లు అన్నారు. శుక్రవారం ఉరవకొండ పట్టణంలో జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు నాగమల్లి ఓబులేసు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచితంగా మట్టి గణపతి ప్రతిమలను వారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై వుందని, ప్రజలు మట్టి గణపతినే పూజించాలని విజ్ఞప్తి చేశారు. మట్టి వినాయక ప్రతిమలను అందించి స్ఫూర్తిని కలిగించారు. పర్యావరణాన్ని కాపాడడానికి జై కిషన్ ఫౌండేషన్ చేస్తున్న కృషిని వారు అభినందించారు. పెద్ద సంఖ్యలో ప్రజలు మట్టి గణపతి ప్రతిమలను తీసుకెళ్లారు.

## తక్షణమే నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలి : సీపీఐ

**విశాలాంధ్ర -యాడికి:** పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ తహశీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ మండల సమితి ఆధ్వర్యం లో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ సీనియర్ నాయకులు సూర్యనారాయణ రెడ్డి, మండల కార్యదర్శి వెంకట రాముడు యాదవ్‌లు మాట్లాడుతూ తక్షణమే పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలన్నారు. పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఇబ్బడిముబ్బడిగా పెంచి సామాన్య ప్రజల నడ్డి విరుస్తోంద న్నారు. ఆహార భద్రత చట్టాన్ని అమలు చేయాలన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తహశీల్దార్ వెంకటేశ్వరమ్మకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు నారాయణ, రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు ఓబీ రెడ్డి, ఆదినారాయణ యాదవ్, సీపీఐ మండల సహాయ కార్యదర్శి పోల రంగస్వామి, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు హుస్సేన్ పీరా, సీపీఐ నాయకులు రఘురామయ్య, నారాయణస్వామి, రంగనాయకులు, అల్లాబకాష్, నాగేంద్ర మల్లికార్జున, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోండి

**విశాలాంధ్ర - ఉరవకొండ:** మండలంలోని బూదగవి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అవినీతి, అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని సీపీఐ అనుబంధ వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెన్నరాయుడు తెలి పారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేక రులతో మాట్లాడారు. గ్రామంలో పనులు చేయకపోయినా, చేసినట్లు బినామీ కూలీలను సృష్టించి లక్షలాది రూపాయల అవినీతి అక్రమాలకు పాల్పడిన వారిపై జిల్లా ఉన్నత స్థాయి అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. స్థానిక అధికారులు తూతూ మంత్రంగా విచారణ చేయలేదని, పారద ర్శకంగా విచారణ చేయాల న్నారు. బూదగవి గ్రామంతో పాటు అనేక గ్రామాల్లో ఇలాంటి అక్రమాలు జరిగాయని, ఉపాధి హామీ పథకం శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా అక్రమాలు జరుగుతున్నాయన్నారు. గామీణ ప్రాంతాలలో వ్యవసాయ కూలీ లకు వరంగా ఉన్న ఉపాధి హామీ పథకాన్ని కొంత మంది అవినీతి అధికారులు వరంగా మార్చు కుంటున్నా రన్నారు. అవినీతికి పాల్పడిన వారిని తక్షణమే తొలగించి, ఆ సొమ్ము ను రికవరీ చేసి వారిపై క్రిమినల్ కేసులో నమోదు చేయాలన్నారు.

## :: సంక్షిప్త సమాచారం ::

### అదృశ్యమైన వ్యక్తి శవమై కనిపించాడు..

**విశాలాంధ్ర-బొమ్మనహాల్:** మండలంలోని దర్గా హొన్నూరు గ్రామానికి చెందిన రాజప్ప (32) గత కొన్ని రోజుల కిందట అదృశ్యమై శుక్రవారం గ్రామా శివారులోని పొలాలలో శవమై కనిపించాడు. ఎస్ఐ నబీ రసూల్ తెలిపిన వివరాల మేరకు.. మృతుడు రాజప్ప ఈ నెల 4న బుధవారం భార్య లక్ష్మీ ఆ గ్రామానికి రాము అనే వ్యక్తితో సన్నిహితంగా ఉండడం చూశాడని, వారిని మందలించి ఇంటి నుండి బయటకు వెళ్లినట్టు మృతుడి సోదరుడు చంద్రహాస్ ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. భార్య లక్ష్మీ ప్రవర్తన తీరుపై పురుగుల మందు తాగి ఆత్మహత్య పాల్పడ్డాడని ఫిర్యాదులో వెల్లడించినట్లు తెలిపారు. మృతుడికి ఒక కూతురు, కుమారుడు ఉన్నట్లు తెలిపారు.

### శివ కృష్ణ సాయి వృద్ధాశ్రమంలో అన్నదాన వితరణ

**విశాలాంధ్ర-తాడిపత్రి:** పట్టణంలోని శ్రీనివాసపురంలో ఉన్న శ్రీ శివ కృష్ణ సాయి వృద్ధాశ్రమంలో శుక్రవారం కౌన్సిలర్ మల్లికార్జున ఆధ్వర్యంలో వృద్ధులతో కలిసి కేక్ కట్ చేసి ఘనంగా జేసీ పవన్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ మాత సేవ స్వచ్ఛంద సంస్థ, బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో శ్రీ శివ కృష్ణ సాయి వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమ వాసులు మాట్లాడుతూ జేసీ పవన్ రెడ్డికి, శ్రీ మాత సేవ స్వచ్ఛంద సంస్థ సభ్యులకు ఆయురారోగ్యములు కలగాలని కోరారు. భగత్ సింగ్ నగర్ జేసీ కుటుంబ అభిమానులు, రైల్వే స్టేషన్ మాస్టర్ రమేష్, శ్రీనివాసులు, నాగేంద్ర, కుళ్ళయప్ప, పవన్, అభిషేక్, అరవింద్, మహేంద్ర, గంగాధర్, లడ్డు పాల్గొన్నారు.

### జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన లక్ష్మణ్..

**విశాలాంధ్ర-యాడికి:** జిల్లా తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గండికోట లక్ష్మణ్ శుక్రవారం హైదరాబాదులోని జేసీ పవన్ రెడ్డి నివాసంలో ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, మీరు ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలన్నారు.

### హెచ్ఐవీ వ్యాధిగ్రస్తులపై వివక్షత తగదు

**విశాలాంధ్ర-గుత్తి:** పట్టణం కస్తూరిబా బాలికల పాఠశాల విద్యార్థులకు, శ్రీసాయి డిగ్రీ కళాశాల విద్యార్థులకు శుక్రవారం హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ కో-ఆర్డినేటర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు పద్మావతి స్కూల్‌లో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఐవీ ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత తగదని సమాజంలో కలసి జీవించాలి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర్ రెడ్డి, నిజాముద్దీన్ హ్యాండ్స్ సిబ్బంది సందీప్ కుమార్ ఏఎన్ఎం కవిత, ఓఆర్‌డబ్ల్యూ, కృష్ణవేణి రాధకుమారి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

### కారుణ్య నియామకం కింద ఉద్యోగం

**విశాలాంధ్ర - జేఎన్టీయూఏ:** స్థానిక జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఈఈఈ విభాగంలో కార్పెంటర్‌గా పని చేస్తున్న బి.శ్రీనివాసులు అకాల మృతి చెందారు. దీంతో కారుణ్య నియామకంలో భాగంగా జూనియర్ అసిస్టెంట్ గా బి.గోవిందరాజులను నియమిస్తూ ఇంచార్జ్ ఉపకులపతి ఆచార్య హెచ్.సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.కృష్ణయ్య, ఓఎస్‌డీ వీసీ ఆచార్య ఎన్.దేవన్న ఆదేశాల మేరకు ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.చెన్నారెడ్డి కారుణ్య నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి రిజిస్ట్రార్లు బి.దుర్గా ప్రసాద్, రంగా నాయక్ పాల్గొన్నారు.

### చెరువును పరిశీలించిన ఆర్డీవో

**విశాలాంధ్ర-శింగనమల:** మండల కేంద్రంలోని శ్రీ రంగరాయల చెరువును శుక్రవారం సాయంకాలం ఆర్డీవో వసంత బాబు, డీఎస్పీ ప్రతాప్ కుమార్, మున్సిపల్ కమిషనర్, శింగనమల తహశీల్దార్ బ్రహ్మయ్య, అనంతపురం తహశీల్దార్ హరికుమార్‌లు చెరువును పరిశీలించారు. వినాయక విగ్రహాలు నిమజ్జనం కొరకు స్థలాన్ని శింగనమల శ్రీ రంగరాయల చెరువు పాతమరవ వద్ద స్థలాన్ని పరిశీలించారు.

### విరాళం అందించడం అభినందనీయం..

**విశాలాంధ్ర-అనంతపురం:** విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు విరాళం అందించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమాం అన్నారు. పెద్దపప్పూరులోని శ్రీ సాయిరాం ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థుల ద్వారా విజయవాడ వరద బాధితుల కోసం విరాళాలు వసూలు చేయగా, వసూలు చేసిన రూ.30,159 శుక్రవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో కరస్పాండెంట్ మదన్ మోహన్ రెడ్డి చేతులమీదుగా ఆ మొత్తాన్ని జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు విరాళం అందించడం ఎంతో గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయిరాం ఇంగ్లీష్ మీడియం పాఠశాల హెచ్ఎం మల్లీశ్వరి, ఇన్చార్జిలు రామాంజినేయులు, గిరి, ఉపాధ్యాయులు భాస్కర్, అనంతయ్య, బాలాజీ, అంపయ్య, రమేష్, పీరా, బాష, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

### ఉచిత అన్నదాన కార్యక్రమం చేపట్టిన ఎన్డీఏ కూటమి నాయకులు

**విశాలాంధ్ర-గుత్తి:** ప్రభుత్వ ఆస్పత్రిలో శుక్రవారం గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, మండల టీడీపీ ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ ఆదేశాల మేరకు గుత్తి జనసేన పార్టీ వారి ఆధ్వర్యంలో జనసైనికుడు రంగ సహకారంతో గర్భవతులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో చిన్న వెంకటేశులు, పాటేల్ సురేష్, బోయగడ్డ బ్రహ్మయ్య, వెంకటపతి నాయుడు, బసినేపల్లి రంగా, మిద్దె ఓబులేష్, మురళి నాయక్, హసేన్ భాష, ధనుంజయ, గుత్తి మండల కమ్మ సంఘం అధ్యక్షుడు బోర్ వెల్ నాగరాజ్, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పండగ పూట కూడా పస్తులేనా..?

**విశాలాంధ్ర-అనంతపురం:** మెడికల్ కళాశాలలో పని చేస్తున్న శానిటేషన్ కార్మికులకు ప్రతినెలా 5వ తేదీలోపు వేతనాలు ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్ డిమాండ్ చేశారు. వీరిరి గత 5 నెలల వేతనాలు వెంటనే ఇవ్వాలంటూ శుక్రవారం పనులు నిలుపుదల చేసి మెడికల్ కళాశాలలో బైటాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేష్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన జీఓ నెం 549 ప్రకారం రూ.16 వేల వేతనం ఇవ్వాలని, ఏ-1 కాంట్రాక్టర్ మాత్రం రూ.11,200 మాత్రమే ఇస్తున్నారన్నారు. ఈపీఎఫ్, ఈఎస్ఐ ఎంత కడుతున్నారో లెక్కలు చెప్పడం లేదన్నారు. కాంట్రాక్టర్ కాలపరిమితి అయి పోయినా ఇంతవరకూ కార్మికుల సమస్యలు పరిష్కరించక పోవడం దుర్మార్గమన్నారు. ఏ-1 కాంట్రాక్టర్ గడిచిన ఈ మూడు సంవత్సరాలల్లో ఏ ఒక్క నెలకూడా సరిగా వేతనం వేయలేదన్నారు. కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడుతుంటే కాంట్రాక్టర్లు, అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించడం సరైంది కాదన్నారు. బకాయి ఉన్న వేతనాలు వేయకపోతే సోమవారం నుండి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర అధ్యక్షులు జి.చిరంజీవి, ఏఐటీయూసీ నగర కార్యదర్శి వీకే కృష్ణుడు, ఏపీ మెడికల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి వెంకటేష్, నారప్ప, లక్ష్మీదేవి, పెద్దన్న, వెంకటేశు, పామీద, ప్రశాంత్ తదితర మెడికల్ శానిటేషన్ వర్కర్లు పాల్గొన్నారు.

## రిజర్వాయర్‌ను సమగ్రంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్

**విశాలాంధ్ర-తాడిపత్రి:** పెద్దపప్పూరు మండలం పరిధిలోని చాగల్లు రిజర్వాయర్‌ను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పరిశీలించారు. చాగల్లు రిజర్వాయర్‌ను అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలోకి వెళ్లి పరిశీలించడం జరిగింది. రిజర్వాయర్ పూర్తి సామర్థ్యం ఎంత, ఇప్పుడు ఎంత నీరు నిల్వ చేస్తున్నాము, పూర్తి సామర్థ్యానికి తగ్గట్టు నీటి నిల్వకు ఉన్న సమస్యలు, ఇన్ ఫ్లో తదితర వివరాలను జిల్లా కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చాగల్లు రిజర్వాయర్‌లో పూర్తి సామర్థ్యానికి తగ్గట్టు ఎక్కువ నీటిని నింపగలిగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను పరిశీలన చేసి ప్రభుత్వానికి తెలియజేయాలని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. రిజర్వాయర్‌లో ఏవైనా మరమ్మత్తులు అవసరమైతే వాటిని చేపట్టేందుకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. హెచ్ఎల్‌సీ ఎస్ఈ రాజశేఖర్, ఇరిగేషన్ ఈఈ రమణారెడ్డి, తహశీల్దార్ బాలాజీ, ఎంపీడీవో రామకృష్ణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు రెండున్నర క్వింటాళ్ల బియ్యం అందజేత

**విశాలాంధ్ర-శింగన మల:** తన వంతు సాయంగా రెండున్నర క్వింటాల్ బియ్యం పంపించి జనసేన పార్టీ శింగనమల మండల అధ్యక్షులుతోట ఓబులేసు దాతృత్వం చాటుకు న్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, శింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పిలుపుమేరకు తనవంతు సహాయంగా విజయవాడ నగర వరద బాధితులకు 50 కేజీల 5 బియ్యం ప్యాకెట్లను అందించారు. త్వరలోనే ఈ సంక్షోభం నుండి వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలు బయటపడుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. జనసేన యువ నాయకులు తోట రామ మోహన్, మిత్ర బృందం పాల్గొన్నారు.

## ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా

**విశాలాంధ్ర-శింగన మల:** నార్పల మండల కేంద్రంలో గత కొద్ది రోజులుగా పంచాయతీ బోర్లు ఎండిపోయి తీవ్ర మైన నీటి ఎద్దడి నెలకొంది. శనివారం వినాయక చవితి పండగ కావడంతో మండల కేంద్రంలో ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని నీటి ట్యాంకర్ల ద్వారా ఉద్దీబావిచేను, గారబావి కొట్టాల, చింత వనం కొట్టాల, కోటవీధి తదితర ప్రాంతాల్లో నీటి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. శుక్రవారం మేజర్ పంచాయతీ కార్యదర్శి అశ్వర్థ నాయుడు, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ రవీంద్రనాథ్ రెడ్డి పరిశీలించారు. స్థానిక కూతలేరు వంక సమీపంలో రెండు బోర్లు వేయడం జరిగిందని నీరు పడ్డాయని, సాధ్యమైనంత త్వరలో ఆ బోర్లకు మోటర్లు బిగించి నీటి ఎద్దడి లేకుండా చూస్తామన్నారు.

## రెండేళ్ల కలలను నెరవేర్చిన వీసీ, రిజిస్ట్రార్

**విశాలాంధ్ర - జేఎన్టీయూఏ:** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయంలో పదవీ విరమణ చేసిన చిరుద్యోగులు 12 మంది రిటైర్డ్ బెనిఫిట్స్ గత ప్రభుత్వం నిర్లక్ష్యపు వైఖరితో సుదీర్ఘ కాలంగా నిరీక్షిస్తున్న ఉద్యోగుల కలలను, ఆకాంక్షలను ఉపకులపతి ఆచార్య హెచ్ సుదర్శన్ రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్ కృష్ణయ్య నెరవేర్చారు. శుక్రవారం పరిపాలన భవనంలో చిరుద్యోగులు వీసీ, రిజిస్ట్రార్‌ను శాలువా, పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. అనంతరం ఉద్యోగులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో 62 ఏళ్ల జీఓ నిరీక్షణ, నిరాశ చెంది సర్వీసు రాక, పెన్షనరీ బెనిఫిట్స్ రాక తీవ్ర ఇబ్బందులు పడ్డామని తెలిపారు. ఇంచార్జ్ ఉపకులపతి, రిజిస్ట్రార్, ఓఎస్‌డీ వీసీ ఆచార్య ఎన్.దేవన్న ప్రత్యేక చొరవతో రూ.4.13 లక్షలు రిలీజ్ చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ ఆఫీసర్ శ్రీ శిరాజుద్దిన్, ఏఆర్ ఎస్.నాగ భూషణ, రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## సీఐను సన్మానిస్తున్న టీడీపీ నాయకులు

**విశాలాంధ్ర-శింగనమల:** సీఐగా బాధ్యతలు స్వీకరించిన కౌలుట్లయ్యను టీడీపీ అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో దేగల శ్రీనివాసులు జిల్లా బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి కోయగూర పెద్దన్న, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మొండిపోగుల స్వామి, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు తరిమెల చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ సమస్యలు పరిష్కరించాలి

**విశాలాంధ్ర- ఉరవకొండ:** నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలను తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్‌ను ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో కలిసి విజ్ఞప్తి చేశారు. తాగునీటి పథకాల కింద పని చేస్తున్న వెయ్యి మంది కార్మికులు గత కొంత కాలంగా సమ్మె చేస్తున్నారని, సమ్మె వల్ల 910 గ్రామాలకు తాగునీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయిందన్నారు. ఉరవకొండ నియోజక వర్గంలో కూడేరు మీదుగా రాయదుర్గం- అనంతపురము 52 గ్రామాల ప్రజలకు రవాణా సౌకార్యార్థము పీఏబీఆర్ బ్యాక్ వాటర్ ప్రవాహం మీద హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణము చేపట్టడానికి దాదాపు రూ.50 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశారన్నారు. పరిపాలనా అనుమతికి గత ప్రభుత్వమే ఆమోదం తెలిపిందని, ఇప్పటివరకు టెండర్లను పిలిచి పనులు ప్రారంభించేందుకు ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. తక్షణమే పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలనిన్నారు.

### పేదల కడుపు కొడుతున్న రేషన్ డీలర్లు

**విశాలాంధ్ర- శింగనమల:** నియోజకవర్గం వ్యాప్తంగా చౌక ధాన్యపు డిపో డీలర్లు పేదల కడుపు కొడుతున్నారు. రేషన్ షాపుల్లో గోనెసంచితో తూకం వేసి లబ్ధిదారుల సంచుల్లో రేషన్ పోస్తున్నారు. ఇంటి దగ్గరకు పోయి చేరుతో కొలిచే సరికి ఒకటి రెండు కేజీలు తక్కువ వస్తున్నాయి. బియ్యం తక్కువ వస్తున్నాఅని అడిగే వారిని రేషన్ డీలర్లు మా షాపులో బియ్యం అయిపోఅవయి, మరొక షాపులో తీసుకోండి అంటున్నారు. ధైర్యంగా అడిగేవారికి బియ్యం వేయకుండా ఉన్నారు. అధికారులకు తెలిసినను రేషన్ షాపులవైపు కన్నెత్తి చూడని మండలాల తహశీల్దార్‌లు, సీఎస్‌డీటీలు, రేషన్ డీలర్ల పై అధికారులకు ఎందుకంత ప్రేమ అని ప్రజలు మోసాలకు గురవుతున్నా అధికారులు స్పందించక పోవడం శోచనీయమని ప్రజలు వాపో తున్నారు. ఇప్పటికైనా అధి కారులు స్పందించి రేషన్ డీలర్లపై చర్యలు తీసుకొని ప్రజలకు న్యాయం జరిగే విధంగా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

### ప్రతిపక్షాలపై ఎమ్మెల్యే ఆగ్రహం

**విశాలాంధ్ర-అనంతపురం రూరల్:** వరద బాధితులను ఆదుకోవడంలో సీఎం చంద్రబాబు ఆ వయసులో అలుపెరగక పని చేస్తుంటే ప్రతిపక్షాలు బురద రాజకీయాలు చేయడం ఏమిటని ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రశ్నించారు. విజయవాడ ప్రాంత వరద బాధితులను ఆదుకునేందుకు తమ వంతు సాయంగా అనంతపురం మార్కెట్ నుంచి 40 టన్నుల టమోటాను ప్రత్యేక వాహనాల్లో పంపే ఏర్పాట్లు చేశారు. శుక్రవారం ఎమ్మెల్యే సునీత జెండా ఊపి వాహ నాలను ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కనివినీ ఎరుగని రీతిలో విజయవాడ ప్రాంతంలో వరదలువచ్చి వేలాది కుటుంబాలు నిరా శ్రయులు కావడంతో బాధితుల్ని ఆదుకునేందుకు టమోటా మండి ఓనర్స్ ముందుకు రావడంపై అభినందనీయం అన్నారు. వరదలను ఆదుకునేందుకు ఆదుకునేందుకు చంద్రబాబు గత ఐదు రోజులుగా రాత్రి, పగలు తేడా లేకుండా అక్కడే ఉన్నారన్నారన్నారు. ప్రభుత్వం ఇంత సాయం చేస్తుంటే ప్రతిపక్షాలు ఇలాంటి వరదల సమయంలో వైసీపీ నాయకులు బురద రాజకీయాలు చేయడం సిగ్గుచేటన్నారు.

## ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించండి

**విశాలాంధ్ర-రాప్తాడు:** తీవ్ర వర్షాభావంతో వేరుసెనగ వంట సాగు చేసుకోని రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకునేందుకు ప్రభుత్వం 80శాతం సబ్సిడీతో విత్తనం అందిస్తామని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలో శుక్రవారం వ్యవసాయశాఖ అధికారులతో కలిసి ఆమె విత్తన నాణ్యతను పరిశీలించి రైతులకు స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ ఈ ఏడాది సకాలంలో వర్షాలు కురవకపోవడంతో చాలా మంది రైతులు వేరుసెనగ విత్తనం సాగు చేయలేదని, కొంత మంది సాగు చేసినా వర్షాలు లేక ఎండిపోయిందన్నారు. చెన్నేకొత్తపల్లి మండలంలో42 వేల ఎకరాలకు గాను 16 వేల ఎకరాలు మాత్రమే పంటలు సాగు చేశారన్నారు. తక్కిన 26 వేల ఎకరాలకు ఈ ప్రత్యామ్నాయ విత్తనం ఇచ్చి రైతులకు సహకారం అందిస్తున్నామన్నారు. ఈ క్రాప్ నమోదు చేసుకున్న రైతులకే క్రాప్ ఇన్సూరెన్స్, ఇన్పుట్ సబ్సిడీలు వర్తిస్తాయన్నారు. ఈ ఏడాది నుంచి రైతులకు ఇన్సూరెన్స్ ప్రీమియం ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. ఈ నెల 10వ తేదీ నుంచి ప్రతి మంగళ, బుధవారాల్లో అధికారులు ప్రతి పంచాయతీలోను పర్యటించి వారి శాఖల పథకాలను వివరించి పొలాలను సందర్శిస్తారన్నారు. వచ్చే ఐదేళ్లలో మండల, జిల్లా స్థాయి యాక్షన్ ప్లాన్ తయారు చేసుకొని ప్రతి ఏటా 15శాతం వారి శాఖల పురోగతిని పెంచేలా చూస్తామని వివరించారు.

## ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే, ఎంపీలు

**విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం:** నగరంలోని చంద్రబాబు నగర్‌లో ఉన్న ప్రభుత్వ పాఠశాలను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ఆకస్మికంగా పాఠశాలకు రావడంతో ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది అప్రమత్తమయ్యారు. ముందుగా ఉపాధ్యాయుల రిజిస్టర్‌ను వారు పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతం ఎంత ఉందన్నది చూశారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అన్నం ముద్ద ముద్దగా ఉండటాన్ని గమనించి ఆయన ఒకింత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి భోజనం విద్యార్థులు ఎలా తింటారని ప్రశ్నించారు. వెంటనే ఏజెన్సీ వారితో మాట్లాడి పాఠశాలకు నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయాలని ఆదేశించారు. మరోవైపు పాఠశాలలో డ్రాప్ అవుట్స్ ఉండటాన్ని గమనించారు. మైనార్టీలు ఎక్కువగా ఈ ప్రాంతంలో ఉండటంతో 8వ తరగతి తర్వాత చదువు మానేస్తున్నారని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఆయన వెంటనే స్పందిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి పాఠశాలను పదో తరగతి వరకు అప్ గ్రేడ్ చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకుడు గంగారామ్, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి లలిత్ కుమార్, రుద్రంపేట పంచాయితీ నాయకులు శ్రీనివాస రెడ్డి, భక్తవత్సలం నాయుడు, పంచాయితి అధ్యక్షుడు ఎస్ఎం బాష, మైనార్టీ నాయకుడు ఖాశీం, బోయపాటి బాలప్ప, నాగభూషణం, నారాయణస్వామి నాయుడు, కుమార్ నాయుడు, గంగవరం అంజి, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## పలువురు అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

**విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం:** అనంతపురం నగర ప్రజలను గత కొన్నేళ్లుగా వేధిస్తున్న ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టే విధంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ఫోకస్ చేశారు. తన క్యాంప్ కార్యాలయంలో నేషనల్ హైవే ప్రాజెక్ట్ డైరెక్టర్ తరుణ్ కుమార్, మేనేజర్ మురళి కృష్ణ, మున్సిపల్ అడిషనల్ కమిషనర్ హరి ప్రసాద్, ట్రాఫిక్ సీఐ రఘుప్రసాద్, ఇతర అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం ఉన్న ట్రాఫిక్ సమస్యలు, వాటి పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలన్న దానిపై చర్చించారు. హెల్మెట్ లేకుండా ప్రయాణం, నగరంలో సీసీ కెమెరాల పర్యవేక్షణ, డ్రంక్ అండ్ డ్రైవ్, ఇతర చర్యల గురించి ఆరా తీశారు. మరోవైపు కొన్నిచోట్ల రహదారులపై ఆక్రమణలు ఉండటం వలన సమస్యలు వస్తున్నాయని అధికారులన్నారు. నగరంలోని ప్రధాన రహదారులతో పాటు రుద్రంపేట, కళ్యాణదుర్గం, బళ్లారి బైపాస్ లలో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉన్నాయని వివరించారు. వీటి నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవాలన్నది చర్చించారు. మరోవైపు రోడ్లన్నీ ప్రతి రోజు శుభ్రం చేయడంతో పాటు ప్లాంటేషన్, ఫ్లై ఓవర్‌పై విద్యుత్ దీపాల ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే దగ్గు పాటి ఆదేశించారు. త్వరలోనే ట్రాఫిక్ సమస్యలపై ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో మాజీ మేయర్ స్వరూప, టిడిపి నాయకుడు గంగారామ్, మున్సిపల్, నేషనల్ హైవే అధికారులు పాల్గొన్నారు.

## నెరవేరిన దశాబ్దాల మెడికల్ కళాశాల కల

**విశాలాంధ్ర-అనంతపురం:** ప్రభుత్వ వైద్య కళాశాల అనంతపురం పూర్వ విద్యార్థుల సంఘం కళాశాల ప్రారంభమైన 25 ఏళ్లకు ఏర్పాటు కావడం శుభపరిమాణం అని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ మాణిక్యరావు తెలిపారు. గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ అనంతపురం అల్యూమిని అసోసియే షన్‌కు ప్యాట్రన్‌గా ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.మాణిక్యరావు, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడిగా ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ ఆచార్య డాక్టర్ కేఎస్ఎస్ వెంకటేశ్వరరావు, సెక్రటరీగా జనరల్ సర్జరీ ప్రధాన విభాగాధిపతి ఆచార్య డాక్టర్ రామస్వామి నాయక్, కోశాధికారిగా ఆర్థోపెడిక్స్ ప్రధాన విభాగాధిపతి ఆచార్య డాక్టర్ మేడా ఆత్మరామ్, కోట్రెజరర్‌గా కళాశాల మొదటి సంవత్సరం 2000వ బ్యాచ్ విద్యార్థి డాక్టర్ మధుసూదన్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ నవీన్ కుమార్, జాయింట్ సెక్రటరీగా డాక్టర్ హరికృష్ణ, ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్‌గా డాక్టర్ షారోన్ సోనియా, డాక్టర్ పద్మ శ్రావణి, డాక్టర్ హేమలత, డాక్టర్ పూర్ణచంద్రశేఖర్, డాక్టర్ విజయ కుమారి, డాక్టర్ వెంకట రమాబాయి, డాక్టర్ ఎస్.మాణిక్యరావు తదితరులు నిమతిమయ్యారని ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్.మాణిక్యరావు తెలిపారు. పూర్వ విద్యార్థుల సంఘం వలన కళాశాల మరింత అభివృద్ధి చెందుతున్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ప్రతి మూడు నెలలకు ఒక సమావేశాన్ని నియమించాలని అనుకుంటున్నట్లు తెలిపారు. మెడికల్ కళాశాలలోని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ పక్కనే ఒక రూమును పూర్వ విద్యార్థుల సంఘంకు కేటాయించినందుకు అసోసియేషన్ డాక్టర్లు ప్రిన్సిపాల్ ఎస్.మాణిక్యరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 07, సెప్టెంబర్ 2024



# హోరాహోరీగా జరుగుతున్న క్రికెట్ పోటీలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణం లోని ఆర్డీటీ మైదానంలో జరుగుతున్న శ్రీ అటల్ బిహారి వాజ్‌పాయ్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. రెండోరోజు జరిగిన ఐదు మ్యాచుల్లో పది జట్లు పాల్గొన్నాయి. మొదటి మ్యాచ్ బిగ్ డాడీ ధర్మవరంకి ఎలెవన్ లగాన్స్ మధ్య జరిగగా బిగ్ డాడీ ధర్మవరం మీద ఎలెవన్ లగాన్స్ 7 వికెట్ల తేడాతో గెలుపొందారు. రెండో మ్యాచ్ రొద్దం టీంకి ఆర్కే 11 టీంకి మధ్య జరగ్గా ఆర్కే 11 టీం మీద రొద్దం టీం 51 పరుగుల తేడాతో గెలుపొందింది. మూడవ మ్యాచ్ రొల్ల టీచర్స్ టీంకి స్పార్టనస్ టీం మధ్య జరిగగా రొళ్ల టీచర్స్ మీద స్పార్టనస్ టీం 7 వికెట్ల తేడాతో గెలుపొందింది. నాలుగవ మ్యాచ్ ఎగ్ రైస్ పీటీపీ టీంకి ధర్మవరం వన్ టౌన్ పీసీకి మధ్య జరగగా ధర్మవరం వన్ టౌన్ పిసి మీద ఎగ్ రైస్ పిటిపి టీం 13 పరుగుల తేడాతో గెలుపొందింది. ఐదో మ్యాచ్ పోట్లమర్రి టీంకి ధర్మవరం కట్టే కింగ్స్ టీం మధ్య జరగ్గా పోట్లమర్రి టీం మీద ధర్మవరం కట్టే కింగ్స్ టీం 27 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ ఐదు మ్యాచుల్లో ప్రతిభను చూపిన ఎలెవన్ లగాన్స్ బుట్ర బాబు, రొద్దం రాజేష్, స్పార్టనస్ సోము శేఖర్, ఎగ్ రైస్ పీటీపీ పీ భరత్, ధర్మవరం కట్టే కింగ్స్ పెద్దన్న అనే ఐదుగురు ఆటగాళ్లకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. హరీష్, బీజేపీ నాయకులు డోలా రాజారెడ్డి, డి.చెర్లోపల్లి నారాయణస్వామి, అంబటి సతీష్, ఎర్రజోడు లోకేష్, జింక చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం : మంత్రి

విశాలాంధ్ర-పెనుకొండ: చంద్ర బాబు రాకతో బీసీ విద్యార్థులకు మరోసారి మంచి రోజులు వచ్చా యని రాష్ట్ర బీసీ, సంక్షేమ, చేనేత, జౌళి శాఖా మంత్రి సవిత అన్నా రు. మండల పరిధిలోని తన స్వ గ్రామం రాంపురంలో ఎంజేపీ గురుకుల పాఠశాలను మంత్రి శుక్రవారం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి పోలా భాస్క ర్, పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు. అనం తరం నిర్వ హించిన విలేకరుల సమావేశం లో మాట్లాడారు. అణగారిన వర్గాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు వసతి తో కూడిన ఉన్నత విద్య అందించాలన్న ఉద్దేశంతో అన్న ఎన్టీ రామారావు, సంక్షేమ హాస్టళ్లను ప్రారంభిం చార న్నారు. ఆయన స్ఫూర్తితో పాలనను సాగిస్తున్న సీఎం చంద్ర బాబు సైతం సంక్షేమ హాస్టళ్ల అభివృద్ధికి ఏటా భారీ ఎత్తున నిధులు మంజూరు చేశార న్నారు. రాష్ట్రంలో రెసిడెన్షియల్ స్కూళ్లన్నీ టీడీపీ ప్రభుత్వాల హయాంలోనే ఏర్పడిన వేనన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా మరో ఆలోచన లేకుండా చంద్రబాబు పెనుకొండ నియోజక వర్గానికి బాలికల రెసిడెన్షియల్ స్కూల్ ను మంజూరు చేశా మన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి పోలా భాస్కర్, కృష్ణ మోహన్, ఆర్డీవో, ఏజీవో రాజేంద్ర రెడ్డి, గురుకుల పాఠశాల కన్వీనర్ రమాదేవి, కోకన్వీనర్ సాగర్, ప్రిన్సిపాల్ జమున, సర్పంచ్ శ్రీనివాసులు, తహశీల్దార్ శ్రీధర్ పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఇంటి పట్టాలు పంపిణీ చేయండి

విశాలాంధ్ర- ఓడీ చెరువు: మండల పరిధి లోని ఇనగలు గ్రామ పంచాయతీలోని గుట్ట ప్రాంతంలో గత రెండేళ్ల నుంచి నిరుపేదలు గుడిసెలు వేసుకుని నివసిస్తున్న నిరుపేదలకు ఇంటి పట్టాలు పంపిణీ సీపీఐ నాయకులు ఆంజనేయులు కోరారు. స్థానిక తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మౌలిక సదుపాయాలైన విద్యుత్ సౌకర్యం, రహదారి సదుపాయం, తాగునీరు తదితర వాటిని కల్పించాలని డిమాండ్ చేశారు. సీపీఐ మండల కార్యదర్శి చలపతి నాయుడు, నాయకులు సుధాకర్, రమణ, రత్నాబాయి, దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి రామచంద్రారెడ్డి జయంతి

విశాలాంధ్ర- పెనుకొండ: మండల పరిధి లోని కొండంపల్లి గ్రామంలో మాజీ మంత్రి రామచంద్రారెడ్డి జయంతి వేడుకులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత, తన కుటుంబ సభ్యులతో కలిసి నివాళ్లర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తన తండ్రి రామచంద్రారెడ్డి పేద ప్రజలు, బడుగు, బలహీన వర్గాల కోసం ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం

విశాలాంధ్ర-కొత్త చెరువు: బుక్కపట్నం బాలుర ఉన్నత పాఠశాలలో తెలుగు పండితుగా పనిచేస్తున్న మాణిక్యం ఇసాక్, జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును గురుపూజోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతన్, డీఈఓ మీనాక్షి చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. ఇందుకుగాను పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఉపాధ్యాయులు ఆయనను ఘనంగా సన్మానించారు. తనకు ఈ అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు. నాగేందర్ ప్రసాద్, భాస్కర్, బాబు, నరసింహులు పాల్గొన్నారు.

## వెలుతురు రావాలి, న్యాయం జరగాలి

విశాలాంధ్ర-ధర్మవరం: కలకత్తాలో జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం చేసి అతి క్రూరంగా దాడి చేసి హత్య చేసిన వారిని బహిరంగంగా ఉరితీయాలని పీడీఎస్‌యూ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ధర్మవరం పట్టణంలోని సర్వేపల్లి రాధాకృష్ణ టూటూరియల్స్ నందు కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగతిశీల విద్యార్థి సంఘం ధర్మవరం అధ్యక్షులు నందకిషోర్ మాట్లాడుతూ కలకత్తాలో జూనియర్ డాక్టర్‌పై జరిగిన దాడి చాల బాధాకరం అని ఆవేద వ్యక్తం చేశారు. చిన్న పిల్లల నుంచి పెద్ద వారి వరకు మహిళలకు ఇంట బయట రక్షణ లేదన్నారు. నంద్యాల జిల్లాలోని ముచ్చుమర్రిలో మైనర్ బాలురు మైనర్ బాలికపై చేసిన అత్యాచారం, కలకత్తాలో మెడికల్ విద్యార్థినిపై జరిగిన అత్యాచారాలు నిదర్శణం అని ఆవేదన వ్యక్తం చేశారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆ కేసు బాధితురాలకి న్యాయం చేయాలన్నారు. హరి, వేణు,అశోక్, వంశీ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 80 శాతం రాయితీతో ఉలువలు పంపిణీ

విశాలాంధ్ర-గుడిబండ: ఖరీఫ్ 2024 సీజన్లో మండలంలోని రైతులు పొలాలను పంటలు వేయని రైతులకు ప్రత్యామ్నాయ పంటగా ప్రభుత్వం ఉలువలు అందిస్తుందని, 80 శాతం సబ్సిడీతో రైతులకు సాగు చేసుకొనుటకు అవకాశం ఉందన్నారు. రైతు సేవా కేంద్రాలో రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకు ఉలువలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. మండలంలోని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి వీరనరేష్ తెలిపారు.

## జీపీఎస్ ఉన్న వాహనాలకు మాత్రమే ఇసుక పంపిణీ

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రభుత్వ కలెక్టర్ ఆదేశాల మేరకు ఇకనుంచి నూతన ఇసుక విధానం అమలులో ఉంటుందని, జీపీఎస్ కలిగి ఉన్న వాహనాలకు మాత్రమే ఇసుక రవాణాకు అనుమతించ పడుతుందని ఆర్డీవో వెంకట శివరామిరెడ్డి తెలిపారు. త్వరలో ఇసుక రవాణా పంపిణీ చేయు తేదీని ప్రకటించడం జరుగుతుందని ఆర్డీవో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇసుక వినియోగదారుల బుకింగ్ రవాణా వ్యవస్థలను మరింత సులభతరం చేస్తున్నామని తెలిపారు. ఇసుకను కేవలం స్టాక్ యాడ్ నుంచి మాత్రమే తీసుకోవాలని తెలిపారు. నియోజకవర్గంలోని తాడిమర్రి మండలం సీసీ రేవు నందు, ముదిగుబ్బ మండలం పిసి రేవు నందు మాత్రమే ఇసుకను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఇసుకను రవాణా చేసే వాహనాలు జీపీఎస్‌తో అనుసంధానమై ఉండాలని తెలిపారు. ఇసుక తీసుకునే చోట పార్కింగ్ సౌకర్యం కూడా చేయడం జరిగిందని, వరుస సంఖ్యలో వాహనాలు మాత్రమే పంపించడం జరుగుతుందని తెలిపారు. స్టాక్ యాడ్ వద్ద మండల సర్వేయర్లు ఉంటారని తెలిపారు. ఇసుక రవాణా వద్ద, పాయింట్ వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఉంటాయని తెలిపారు.

## రోగులకు సేవ చేయడం దైవ సేవతో సమానం

విశాలాంధ్ర-ధర్మవరం: రోగులకు సేవ చేయడం దైవ సేవతో సమానమని శ్రీ సత్యసాయి సేవా సమితి కన్వీనర్ నామా ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని 360 మంది రోగులకు భోజనపు ప్యాకెట్లు, వాటర్ ప్యాకెట్స్ ఆసుపత్రి సిబ్బంది చేతుల మీదుగా రోగులకు అందజేశారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు ప్రత్యేకంగా స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కన్వీనర్ మాట్లాడుతూ ఈ సేవా కార్యక్రమానికి దాతలుగా కీర్తిశేషులు దాసరి తులసమ్మ జ్ఞాపకార్థం భర్త వెంకటస్వామి నిర్వహించడం పట్ల వారు కృతజ్ఞతలు తెలిపారు. దాతల సహాయ సహకారాలతోనే ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో సంతోషాన్నిచ్చిందని తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపరెంట్ మాధవి మాట్లాడుతూ శ్రీ సత్యసాయి సేవా సమితి వారు చేస్తున్న సేవలు రోగులకు వరంగా మారాయన్నారు. అనంతరం సూపరింటెండెంట్ సత్య సాయి సేవ సమితి వారికి ఆసుపత్రి తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. సేవా సమితి సభ్యులు చంద్రశేఖర్, రెడ్డప్ప, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, పద్మతో పాటు సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

## వాటర్ వర్క్స్ సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-పెనుకొండ: శ్రీరామ్ రెడ్డి వాటర్ వర్కర్స్ సమస్యలు పరిష్క రించి సమ్మె విరమింప చేయాలని బీసీ సంక్షేమశాఖ మంత్రి సవితకి ఆ యూనియన్ నాయకులు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా 700 మంది సత్యసాయి వాటర్ వర్కర్స్ కార్మికులుకు 6 నెలలుగా జీతాలు లేక వారి కుటుంబాలు చాలా తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారన్నారు. వీటితోపాటు పీఎఫ్, ఈఎస్ సమస్యలు పరిష్కరించాలన్నారు. కార్మికులపై రాజకీయ వేధింపులు ఆపాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి వాటర్ వర్కర్స్ యూనియన్ నాయకులు రమేష్, నాగేంద్ర, ఎల్లప్ప, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి ఆటల పోటీలు

విశాలాంధ్ర-ధర్మవరం: ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆవిర్భవించి 50 వసంతాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా సత్యసాయి జిల్లా శాఖ ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా శాఖ వారి ఆధ్వర్యంలో యూటీఎఫ్ స్వర్ణోత్సవ సంబరాల సందర్భంగా జిల్లా స్థాయి, బాస్కెట్ బాల్, షటిల్ బ్యాడ్మింటన్, వాలీబాల్, 100, 200, మీ రన్నింగ్ 400 మీ వాకింగ్, షాట్ పుట్, జావలిన్ త్రో, క్యారమ్స్ తదితర వాటిలో పురుషులకు క్రీడా పోటీలు ఈ నెల 8వ తేదీన ఆదివారం మడకశిర పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల లోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించబడునని ధర్మవరం యుటిఎఫ్ ప్రాంతీ య కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయ చంద్రా రెడ్డి తెలిపారు. జిల్లా మహిళా టీచర్స్ కొరకు ఈ నెల 14న రెండవ శనివారం కదిరి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల నందు మహిళా టీచర్స్ కొరకు షటిల్, త్రో బాల్, షాట్ పుట్, స్పీడ్ వాక్, టెన్నికాయిట్ పోటీలు నిర్వహింస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని వారు తెలిపారు. ధర్మవరం జోన్ నాయకులు రామకృష్ణ నాయక్, ఆంజనేయులు, లక్ష్మయ్య, హరికృష్ణ, రాం ప్రసాద్, సాయి గణేష్,, రామాంజ నేయులు, అమర్ నారాయణరెడ్డి, వినయ్ కుమార్, శివయ్య, గోపాల్ రెడ్డి, సకల చంద్రశేఖర్, సురేష్ పాల్గొన్నారు.

## డాక్టర్ సత్య నిర్ధారన్‌కు మదర్‌థెరిస్సా అవార్డు

విశాలాంధ్ర-ధర్మవరం:పట్టణంలోని డాక్టర్ సత్య నిర్ధారణ గత పదేళ్లుగా రెడ్ క్రాస్ సొసైటీలో విశేష సేవలు అందించినందున, కర్ణాటక రాష్ట్రం బెంగళూరులోని సోమల రాజు ఫౌండేషన్ 12వ వార్షికోత్సవం సందర్భంగా వారికి మదర్ తెరిసా అవార్డు లభ్యం కావడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ సత్య నిర్ధారణ మాట్లాడుతూ తాను పట్టణములో వైద్య, విద్య, తదితర వాటిలో పేద ప్రజలకు వివిధ సేవలు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో తనకు మాత్రమే ఈ అవార్డు రావడం అభినందించదగ్గ విషయమన్నారు. ఈ అవార్డును ఈ నెల 14న బెంగళూరు జక్కరులోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సముదాయ భవనంలో జాతీయ అవార్డుల ప్రధాన ఉత్సవ కార్యక్రమంలో తాను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. గత 30 ఏళ్లుగా ఎన్జీవోలతో ధర్మవరం వృద్ధుల కోసం దివ్యాంగుల కోసం, దీర్ఘకాలిక బాధితుల కోసం 1.20 లక్షలు మందికి ఉచిత వైద్య సేవలను అందించడంతో పాటు వైద్య శిబిరాలనునిర్వహించడం జరిగిందని తెలిపారు. ఇటీవల వృద్ధుల సామాజిక ఆరోగ్య ప్రణాళికల కేంద్రం బత్తలపల్లి నందు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గౌతమ బుద్ధ వికాస సేవా సమితి స్థాపించి, గౌతమ బుద్ధ హరిత వికాస వృద్ధుల విడదీ పర్యాటక కేంద్రమును నిర్మించడం జరుగుతుందని తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ లైఫ్ మెంబర్గా, 150 ఐఆర్‌సిఎస్ లైఫ్ మెంబర్గా చేర్పించడం జరిగిందన్నారు. 1600 మందిచే పది రక్తదాన శిబిరాలు, గత పది సంవత్సరాలుగా 20 అవార్డులు అందుకోవడం జరిగిందని తెలిపారు. జి రసం సభ్యుడిగా, సాహితీ కార్య క్రమాలు చార్వక కార్యకర్తగా, వాయిస్ ఆఫ్ చార్వక ఉప సంపాదకులుగా బాధ్యతలను నిర్వర్తిస్తున్నానని తెలిపారు. ఈ అవార్డు పట్ల రెడ్ క్రాస్ పలు సీనియర్లు, జూనియర్లు, విద్యావేత్తలు, అధికార, అనధికారులు అభినందన శుభాకాంక్షలు తెలిపారు.

## :: సంక్షిప్త సమాచారం ::

### మానవతా సంస్థ నూతన కమిటీ ఎంపిక

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ఎన్జీవో హోంలో ఆదివారం సాయంత్రం 5:30 గంటలకు మానవతా సంస్థ నూతన కార్యవర్గాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రస్తుత అధ్యక్షులు తల్లం నారాయణమూర్తి తెలిపారు. నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం ఇదే రోజు జరుగుతుందని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమానికి సెంట్రల్ కమిటీతో పాటు జిల్లా చైర్మన్ ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొంటారని తెలిపారు. సభ్యులందరూ సమావేశానికి తప్పక హాజరుకావాలన్నారు. అనంతరం నూతన కమిటీతో భవిష్యత్తులో నిర్వహించు ప్రజాసంక్షేమ సేవా కార్యక్రమాల చర్చ ఉంటుందని తెలిపారు.

### ప్రతిఒక్కరూ మట్టి వినాయకులనే ప్రతిష్టించాలి

విశాలాంధ్ర-ధర్మవరం: పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిఒక్కరూ మట్టి వినాయకులనే ప్రతిష్టించాలని టీడీపీ మాజీ ఎస్సీసెల్ అధ్యక్షుడు దారా పోతలయ్య తెలిపారు. స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్లో మాజీ ఎస్సీసెల్ అధ్యక్షుడు దారా పోతలయ్య, నాయకులు వేణుగోపాల్రెడ్డి, చంద్రాయుడు, నాగరాజు, ఆనంద్, ఇస్మాయిల్, గిరిరాజు, దారా మల్లికార్జునలు రూరల్ ఎస్సై నరేంద్రను శాలువాలతో సత్కరించి మట్టివినాయక విగ్రహాలను అందించారు. అనంతరం స్టేషన్లోని సిబ్బందికి మట్టి వినాయకులను పంపిణీ చేశారు.

### పోషణ్ అభియాన్ గోడపత్రిక విడుదల

విశాలాంధ్ర-పుట్టపర్తి: జాతీయ పోషక ఆహార మాసోత్సవాల్లో భాగంగా ప్రతి ఒక్కరికీ పోషక ఆహారం అందించాలన్నది ఈ కార్యక్రమం ఉద్దేశమని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని మీకోసం సమావేశ మందిరంలో ఐసీడీఎస్ శాఖ ఆధ్వర్యంలో 7వ రాష్ట్రీయ పోషణ్ మహే పోష కాహార మాసోత్సవాల్లో గోడపత్రిక విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారి నాగమల్లేశ్వరి ఇతర అధికారులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూజాతీయ పోషక ఆహార మాసోత్సవాల్ విద్యార్థులు పోషక ఆహార పదార్థాలపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదన్నారు.

### మంత్రితో వైసీపీ సర్పంచ్‌లు భేటీ

విశాలాంధ్ర-పెనుకొండ: మండలానికి చెందిన వైసీపీ సర్పంచులు శుక్రవారం స్థానిక పార్టీ క్యాంపు కార్యాలయం నందు మంత్రి సవితతో బేటీ అయ్యారు. పంచాయతీ సంబంధించిన నిధులు మంజూరు చేయాలని మంత్రిని కలిసి ఈ సందర్భంగా విన్నవించారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ గత ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేశారని, సర్పంచుల నిధులను పక్కదారి పట్టించిందని, రావాల్సిన నిధులు నేరుగా పంచాయతీలకే ఇస్తామన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం ఈ సీజన్లో డ్రైనేజీలు శుభ్రంగా ఉంచాలని, దోమల వలన అనేక రోగాలు ఉత్పన్నమవుతున్నాయని, పంచాయతీ కార్యదర్శులు సర్పంచులు, తాగునీటి మీద పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచనలు చేశారు.

### కళ్యాణ మండపానికి నిధులు మంజూరు చేయండి

విశాలాంధ్ర -పెనుకొండ: నియోజకవర్గ ఉప్పర సంఘ నాయకులు శుక్రవారం పార్లమెంటు సభ్యులు బీకే పార్థసారథిని స్థానిక ఆయన కార్యాలయంలో సన్మానించారు. ఈ సందర్భంగా సోమందేపల్లి మండల కేంద్రంలో ఉప్పర కళ్యాణ మండపం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా బీకే పార్థసారథి మాట్లాడుతూ టీడీపీ ఆవిర్భావము నుండి వెనుకబడిన తరగతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిందన్నారు. ప్రతి కులస్థులు తమ సమస్యలు చర్చించేందుకు ఒక వేదిక కావాలని, అది ఒక కళ్యాణ మండపం అయితే వారికి అన్ని విధాలుగా ఉపయోగ పడుతుందని చెప్పారు. ఆ సంఘం నాయకులు గోపాల్, శేఖర్, రామచంద్రప్ప, నల్లప్ప, గంగప్ప, ఆదినారాయణప్ప, నాగప్ప, కొల్లప్ప, కొండప్ప, కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

### నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యం

విశాలాంధ్ర-బుక్కపట్నం: నిరుద్యోగ యువతీ యువకుల ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే నైపుణ్య అభివృద్ధి సంస్థ ఉద్దేశమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ హుస్సేన్, జిల్లా నైపుణ్యా అభివృద్ధి అధికారి అబ్దుల్ ఖయ్యూం తెలిపారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు నిరుద్యోగ యువతీ, యువకుల కోసం రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి ఆధ్వర్యంలో ఈనెల 10న జాబ్ మేళా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జాబ్ మేళాకు ఐదు కంపెనీల ప్రతినిధులు హాజరవుతారని, పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ, డిప్లమా, పీజీ పూర్తి చేసిన 18 నుంచి 35 ఏళ్లలోపు వారు పాల్గొనవచ్చని తెలిపారు.

### బాధ్యతగా పనిచేసి సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-ముదిగుబ్బ: మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గొడ్డుమర్రి ఆదినారాయణ యాదవ్ అధ్యక్షతన శుక్రవారం సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అన్ని శాఖల అభివృద్ధి, సమస్యలపై చర్చించడం జరిగింది. శాఖల వారీగా ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులకు ఎంపీపీ ఆదేశించడం జరిగినది. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కమార్ యాదవ్ సహకారంతో సమస్యలు పరిష్కారం చూపుతానన్నారు. అధికారులు బాధ్యతగా పనిచేసి ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. మండల స్థాయి అధికా రులు, వైస్ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

### లారీ ఢీకొని వృద్ధుడు మృతి..

విశాలాంధ్ర- పెనుకొండ : స్థానిక ఎస్‌కేడీ వై జంక్షన్ వద్ద శుక్రవారం వృద్ధుడు శివా రామి రెడ్డి (60) మృతి చెందాడు. కర్ణాటకలోని పావుగడకు చెందిన ఆయన తన బంధువులు సోమందేపల్లి మండలం పందివర్తి గ్రామంలోని తన బంధువుల ఇంటికి వచ్చాడు. అనంతరం తిరిగి పావుగడకు వెళుతుండగా బెంగళూరు నుండి హైదరాబాద్‌కు వెళ్తున్న తమిళనాడు లారీ అతివేగంగా, అజాగ్రత్తగా డ్రైవర్ లారీని నడపడంతో నడిచి వెళుతున్న శివరామిరెడ్డిని ఢీకొన్నాడు. దీంతో తలకి బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకొని, మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## స్టూడియో యజమానికి వినియోగదారుల న్యాయస్థానం జరిమానా

విశాలాంధ్ర-పుట్టపర్తి: వివాహానికి ఫోటోలు వీడియో తీసి, అందించని ఫోటో స్టూడియో యజమానికి వినియోగదారుల న్యాయస్థానం జరిమానా విధించింది. స్టూడియో యజమాని తీసుకున్న మొత్తం వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తూ రూ.50 వేల పరిహారం చెల్లించాలని జిల్లా వినియోగదారుల న్యాయస్థానం అధ్యక్షులు ఎం.శ్రీలత శుక్రవారం తీర్పు చెప్పారు. వినియోగదారుని ఫిర్యాదు మేర పూర్వపరాలు ఇలా ఉన్నాయి. నగరానికి చెందిన శ్రీనివాస కుమార్ తన కుమారుడి వివాహానికోసం ఫోటోలు వీడియోలు తీయడానికి ప్రతివాది కే జయచంద్రకు చెందిన స్టూడియోతో గత సంవత్సరం రూ.85 వేలకు అప్పగించాడు. మొత్తం రూ.75 వేలు చెల్లించాడు. ఫోటోలు వీడియో ఇవ్వగానే మిగిలిన రూ.10 వేలు చెల్లించటానికి అంగీకరించాడు. నెలలు గడుస్తున్నా ఫోటోలు ఇవ్వకపోవడంతో ఫోటోగ్రాఫర్‌ను నిలదీశాడు. ఫోటోలు, వీడియో ఇవ్వటం వీలుపడటం లేదని, కావాలంటే మొత్తం డబ్బు తిరిగి ఇస్తానని పేర్కొని కూడా ఆ మొత్తం తిరిగి ఇవ్వకపోవడంతో అర్జిదారుడు జిల్లా వినియోగదారుల కమిషన్ను ఆశ్రయించాడు. మొత్తం రూ.75 వేల రూపాయలు 24శాతం వడ్డీతో సహా చెల్లింపు చేయాలని మానసిక వేదనకు, సేవాలోపానికి వెరసి మరో లక్ష రూపాయలు, కోర్టు ఖర్చులకోసం రూ.20 వేలతో సహా చెల్లించాలని అర్జీ దాఖలు చేసుకున్నాడు. నోటీసులు అందుకున్న సదరు ఫోటో స్టూడియో యజమాని గైర్హాజరయ్యారు. ఫిర్యాదుదారుని అర్జీలో పొందుపరిచిన అంశాలను పరిగణించి రూ.75 వేలు తొమ్మిది శాతం వడ్డీతో చెల్లించాలని రూ.5 వేలు మానసిక వేదనకు సేవలోపానికి పరిహారంగాను, ఖర్చులకు గాను ఐదువేల రూపాయలు 45 రోజుల్లోగా చెల్లించాలని జిల్లా వినియోగదారుల న్యాయ స్థానం అధ్యక్షులు ఎం.శ్రీలత, సభ్యులు డి.గ్రేస్ మేరి, బి.గోపీనాథ్‌ల ధర్మాసనం తీర్పు వెలువరించింది.

## అక్రమంగా మూగ జీవాలు కంటైనర్‌లో కసాయికి తరలింపు

విశాలాంధ్ర-గోరంట్ల: అక్రమ సంపాదన కోసం మానవత్వం విడిచి కర్కశకంగా మూగజీవాలను మేత నీళ్లు లేకుండా ఒకే కంటైనర్ వాహనంలో తాళ్ళతో బంధించి, కేరళ, తమిళనాడు రాష్ట్రాలకు కసాయికి తరలిస్తుండగా గోరంట్ల సీఐ బోయ శేఖర్ వాహనాన్ని సీజ్ చేసి, పశువులను గోషాలకు తరలించారు. గోరంట్ల సీఐ బోయ శేఖర్ తెలిపిన వివరాల మేరకు గుడిబండ నుండి గోరంట్ల మీదుగా కేరళ తమిళనాడు రాష్ట్రానికి అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా కంటైనర్ వాహనంలో 29 ఎనుములు, 4 ఎద్దులు, రెండు 2 దూడలు, 6 ఎనుము దూడలు, మొత్తం 41 పశువులను శుక్రవారం తరలిస్తున్న సమాచారం అందుకున్న సీఐ శేఖర్ సిబ్బందితో గోరంట్ల మండలంలోని కొండాపురం క్రాస్ వద్ద వాహనాన్ని అదుపులోకి తీసుకున్నారు. ఆ వాహనాన్ని సీజ్ చేసి గోరంట్ల పోలీస్ స్టేషన్ తరలించారు. తుంకూరు వద్ద గల గోశాలకు తరలించినట్లు తెలిపారు. కంటైనర్ లారీ వాహన యజమాని గుడిమండకు చెందిన ఈడిగ మంజునాథ్, డ్రైవర్ చాకు పరం బెల్ వయనాడు జిల్లా కేరళకు చెందిన డ్రైవర్ యాసిన్‌లపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు తెలిపారు. పశువుల అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచడం జరిగిందని, అక్రమంగా కేరళ తమిళనాడు రాష్ట్రాలకు కసాయి వాటికి తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## వరద బాధితులకు అన్ని రకాలుగా సేవలు అందిస్తాం



విశాలాంధ్ర-ధర్మవరం: విజయవాడ వరద బాధితులకు అన్ని విధాలుగా తమ సహాయ సహకారాలను అందిస్తామని పట్టు చీరల తయారీ వ్యాపారస్తుల సంఘం అధ్యక్షులు గిర్రాజు రవి, ఉపాధ్యక్షులు పోలా ప్రభాకర్, నీలూరి శ్రీనివాసులు, కోశాధికారి కాలవల మురళీధర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నడూలేని విధంగా విజయవాడ పట్టణాన్ని వరదలు ముంచెత్తి వందల సంఖ్యలో మనుషులు పశువులు ఇబ్బంది పడడం జరిగిందన్నారు. వరద సమయంలో పదుల సంఖ్యలో మనుషులు ప్రాణాలుకోల్పోవడం జరిగిందని తెలిపారు. ఎంత డబ్బు ఉన్నా, వరద వచ్చిన పరిస్థితిలో మనుషులందరూ ఒక్కటే అన్న ఆలోచనతో వరద బాధితులకు తాము సహాయ సహకారాలు తప్పక అందిస్తామనిన్నారు. వ్యాపారస్తులందరూ ఏకధాటితో విజయవాడ వరద బాధితులను ఆదుకోవలసిన బాధ్యత ఉందని వారు కోరారు. సమావేశం రోజున వ్యాపారస్తులందరూ తమకు తోచిన సహాయ సహకారాలను అందించి మానవత్వాన్ని చాటుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సభ్యులు బండారు శ్రీనివాసులు, గాండ్ల రామాంజి పల్లా నవీన్, సహాయ కార్యదర్శి హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నందమూరి మోక్షజ్ఞ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - హిందూపురం: స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తనయుడు నందమూరి మోక్షజ్ఞ జన్మదిన వేడుకలు శుక్రవారం ఎమ్మెల్యే కార్యాలయం నందు ఎన్‌బీకే ఫ్యాన్స్ ఆధ్వర్యంలోను, తారకరామ సర్కిల్ నందు ఘనంగా మోక్షజ్ఞ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందాల కథానాయుడు, అభిమాన ప్రజానాయకుడు నందమూరి బాలకృష్ణ తనయుడుగా నందమూరి మోక్షజ్ఞ త్వరలోనే వారసత్వాన్ని పునికిపుచ్చుకొని, సినీరంగంలో ప్రవేశించి తెలుగు ప్రేక్షకుల ఆదరాభిమానాలు పొందాలని ఆకాంక్షించారు. నందమురి తరంలో మరో హీరో రాబోతున్నాడని, అతనికి దేవుడు ఉజ్వల భవిష్యత్ ప్రసాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ అధ్యక్షులు వడ్డే అంజనప్ప, పట్టణ అధ్యక్షులు డీఈ రమేష్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి షఫీఉల్లా, ఆల్ ఇండియా ఎన్‌బీకే ఫ్యాన్స్ కన్వీనర్ నంబూరు సతీష్, టౌన్ వైడ్ ఎన్‌బీకే ఫ్యాన్స్ అధ్యక్షుడు బండారు బాలాజీ, ఉపాధ్యక్షుడు హెచ్ఎన్ రాము, రాష్ట్ర బీసీ మహిళా తెలుగు రైతు కార్యదర్శులు అమర్నాథ్, పరిమళ, నారాయణ రెడ్డి, కౌన్సిలర్లు రాఘవేంద్ర, అంజలి రెడ్డి, ఇర్షాద్, అహ్మద్, ఆయూబ్, సునీతా రెడ్డి, లీగల్ సెల్ పార్లమెంట్ అధ్యక్షులు శివ, శంకర్, నాగేంద్ర, మహిళా అధ్యక్షులు విజయలక్ష్మి, రాష్ట్ర అంగన్వాడీ రాష్ట్ర కార్యదర్శి వెంకటలక్ష్మి, ఎన్‌బీకే ఫ్యాన్స్ రమేష్ పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, శనివారం 7, సెప్టెంబరు 2024

# ఏపీసీయూకి నీతి అయోగ్ ఐసీఎస్ఎస్ఆర్ ప్రాజెక్టులు

**విశాలాంధ్ర-అనంతపురం :** నీతీ ఆయోగ్, ఇండియన్ కౌన్సిల్ ఫర్ సోషల్ సైన్స్ రీసెర్చ్, న్యూ ఢిల్లీ వంటి ప్రముఖ జాతీయ ఏజెన్సీలు నిధులు సమకూర్చిన రెండు ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయ ఆర్థిక శాస్త్ర శాఖాధ్యక్షులు, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వై.కేశవ రెడ్డి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బ్రజరాజ మిశ్రాకు లభించాయి. రాష్ట్రంలోని కెపాసిటీ బిల్డింగ్ యూనివర్సిటీలను పర్యవేక్షించడం, మూల్యాంకనం చేయడం అనే పేరుతో, కేంద్ర ప్రాయోజిత పథకాలైన రాష్ట్రీయ బాల్ స్వాస్థ్య కార్యక్రమం రాష్ట్రీయ కిషోర్ స్వస్థియ కార్యక్రమం (పీఎం శిక్షణా కార్యక్రమం), శక్తి నిర్మాణ్ ప్రభావాన్ని అంచనా వేయడం నీతి ఆయోగ్ ప్రాజెక్ట్ లక్ష్యం. ఈ ప్రాజెక్ట్ వర్సిటీ విద్యార్థులను క్లిష్టమైన విధాన పరిశోధనలో చేర్చడం ద్వారా వారి విద్యా, ఆచరణాత్మక సామర్థ్యాలను మెరుగుపరుస్తుంది. ఈ విభాగానికి చెందిన పీహెచ్‌డీ, ఎంఎస్సీబీఎస్సీ విద్యార్థులు రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన ప్రభుత్వ పాఠశాలల నుండి సమాచారాన్ని సేకరిస్తారు. ఇది సామాజిక సవాళ్లను సమర్థంగా ఎదుర్కొనేలా విద్యార్థులను సిద్ధం చేయడంతో పాటు భారతదేశ అభివృద్ధి ప్రయాణంలో వారి చురుకైన భాగస్వామ్యాన్ని ప్రోత్సహించే నిర్దిష్టమైన అభ్యాస వాతావరణాన్ని పెంపొందించడానికి ఆ విభాగం అచంచలమైన నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. అంతేకాకుండా, డాక్టర్ కేశవరెడ్డి, డాక్టర్ మిశ్రా విజన్ వికసిత భారత్ ఏ2047 అనే విస్తృత థీమ్‌తో సెంటర్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషల్ స్టడీస్, ఐసీఎఫ్ఏఐతో కలిసి ముఖ్యమైన ఇండియన్ కౌన్సిల్ ఫర్ సోషల్ సైన్స్ రీసెర్చ్ సహకార పరిశోధన ప్రాజెక్ట్‌ను కూడా పొందారు.

**ప్రాజెక్ట్ శీర్షిక పనిచేసే ప్రదేశంలో గ్లాస్ సీలింగ్‌లను విచ్ఛిన్నం చేయడం:** దక్షిణ భారతదేశంలోని ఎంఎస్ఎంఈ సెక్టార్‌లో మహిళా పారిశ్రామికవేత్తలను శక్తివంతం చేయడం. ఈ పరిశోధన దక్షిణ భారత రాష్ట్రాల్లోని ఎం ఎస్ ఎం ఈ రంగంలో మహిళా పారిశ్రామికవేత్తలు ఎదుర్కొం టున్న అడ్డంకులను కఠినంగా పరిశోధిస్తుంది. వ్యవస్థాపకులకు సాధికారత కల్పించడంతో పాటు వికసిత భారత్ ప్రతిష్టాత్మక లక్ష్యాలకు అనుగుణంగా కార్యాచరణ విధాన పద్ధతులను రూపొందించే లక్ష్యంతో సాగుతుంది. అధ్యాపకులు ఇద్దరూ వారికి లభిస్తున్న బలమైన మద్దతుకు, గౌరవనీయ ఉపకులపతి ప్రొఫెసర్ ఎస్ఏ కోరి, డీన్ ఆచార్య సి.షీలా రెడ్డి ప్రొఫెసర్ రామ్ రెడ్డికు కృతజ్ఞతలు తెలియజేశారు.

# దేశ పురోగతికి యువత వెన్నెముక : కలెక్టర్ వినోద్‌కుమార్

**విశాలాంధ్ర-అనంతపురం:** యువత దేశ పురోగతికి వెన్నెముక అని, వారి శక్తి సామర్థ్యాలతో దేశాభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అన్నారు. శుక్రవారం నెహ్రూ యువ కేంద్ర, అనంతపురము, కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడా శాఖ, భారత ప్రభుత్వం కార్యాలయంను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నెహ్రూ యువ కేంద్ర వారు నిర్వహిస్తున్న యువ ఉత్సవ్, యూత్ పార్లమెంట్, కేంద్ర ప్రభుత్వ పథకాలు అమలు, స్పోర్ట్స్ మీట్స్, యూత్ ఎక్సేంజ్ ప్రోగ్రామ్స్, సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ యువజన అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రోగ్రాం ఇన్చార్జి శ్రీనివాసులు, జాతీయ యువజన అవార్డు గ్రహీత బిసాటి భరత్, ఎస్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు సుంకర రమేష్, రాష్ట్రపతి అవార్డు గ్రహీతలు జీవన్ కుమార్, జయ మారుతి, సాయి ట్రస్ట్ వ్యవస్థాపకులు విజయ సాయి, సామాజిక సేవా కార్యకర్తలు రామకృష్ణ రెడ్డి, మహేష్ బాబు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఇంచార్జ్ శ్రీనివాసులు, జాతీయ యువజన అవార్డు గ్రహీత బిసాటి భరత్, ఎస్ఆర్

ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు సుంకర రమేష్, రాష్ట్రపతి అవార్డు గ్రహీతలు జీవన్ కుమార్, జయ మారుతి, సాయి ట్రస్ట్ వ్యవస్థాపకులు విజయ సాయి, సామాజిక సేవా కార్యకర్తలు రామకృష్ణ రెడ్డి, మహేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# 74 ఏళ్ల వయసులో చంద్రబాబు దిక్సూచిలా పనిచేస్తున్నారు..

## ప్రతిపక్షాలు బురద రాజకీయాలు చేయడం తగదు
### -రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత
### -వరద బాధితులకు మండి ఓనర్స్ ట్రాన్స్ పోర్టు అసోసియేషన్ చేయూత

విశాలాంధ్ర-అనంతపురం రూరల్: వరద బాధితులను ఆదుకోవడంలో సీఎం చంద్రబాబు ఆ వయసులో అలుపెరగక పని చేస్తుంటే ప్రతిపక్షాలు బురద రాజకీయాలు చేయడం ఏమిటని ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రశ్నించారు. విజయవాడ ప్రాంత వరద బాధితులను ఆదుకునేందుకు తమ వంతు సాయంగా అనంతపురం మార్కెట్ నుంచి 40టన్నుల టమోటాను రవాణా చార్జీలు లేకుండా తీసుకెళ్లేందుకు టమోటా మండి ఓనర్స్ అసోసియేషన్ ప్రత్యేక వాహనాల్లో పంపే ఏర్పాట్లు చేశారు. శుక్రవారం ఎమ్మెల్యే సునీత జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కనివినీ ఎరుగని రీతిలో విజయవాడ ప్రాంతంలో వరదలువచ్చి వేలాది కుటుంబాలు నిరాశ్రయులు కావడంతో బాధితుల్ని ఆదుకునేందుకు టమోటా మండి ఓనర్స్ ముందుకు రావడంపై అభినందనీయం అన్నారు. వరదలను ఆదుకునేందుకు ఆదుకునేందుకు చంద్రబాబు గత ఐదు రోజులుగా రాత్రి, పగలు తేడా లేకుండా అక్కడే ఉన్నారన్నారన్నారు. 76 ఏళ్ళ వయసులో జేసీబీలు, ట్రాక్టర్లు ఎక్కి ఆ ప్రాంతాలకు వెళ్తున్నారన్నారని, ప్రభుత్వం ఇంత సాయం చేస్తుంటే ప్రతిపక్షాలు ఇలాంటి వరదల సమయంలో వైసీపీ నాయకులు బురద రాజకీయాలు చేయడం సిగ్గుచేటన్నారు.

# శాంతియుతంగా వినాయక నిమజ్జనం జరుపుకోవాలి..

## ఎస్సై వెంకటనారాయణ

**విశాలాంధ్ర-అమడగూరు:** మండల పోలీస్ స్టేషన్లో శుక్రవారం పలు పార్టీలు, పలు సంఘాల నాయకులతో ఎస్సై వెంకటనారాయణ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ వినాయక చవితి పండుగను శాంతియుతంగా, సంతోషంగా మండల ప్రజలు జురుపుకోవాలన్నారు. వినాయకుని నిమజ్జనంలో ఎలాంటి సంఘటనలు చేసుకోకుండా గలాటాలు, దాడులు చేసుకోకుండా శాంతియుతంగా పండుగను జరుపుకోవాలని కమిటీ మెంబెర్స్‌కి సూచించారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు కార్యకర్తలు మండల ప్రజలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సై వెంకటనారాయణ

## క్రీడా శిఖరాలను అధిరోహించేలా తర్ఫీదు..

**విశాలాంధ్ర-జేఎన్టీయూఏ:** క్రీడా పోటీలలో విద్యార్థులకు విజయా శిఖరాలు అధిరోహించేలా తర్ఫీదు ఇవ్వాలని ఇంచార్జ్ ఉపకులపతి ఆచార్య హెచ్.సుదర్శన రావు, ఓఎస్డీ ఆచార్య దేవన్న, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.కృష్ణయ్య అన్నారు. శుక్రవారం పరిపాలన భవనంలో ఉపకులపతి అధ్యక్షతన 15వ స్పోర్ట్స్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ ఆల్ ఇండియా మరియు సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ పోటిలలో ఎక్కువ పథకాలు సాధించే విధంగా ప్రణాళిక రూపకల్పన చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఏపీ ఆచార్య ఎస్వీ సత్యనారాయణ, డీఈ ఆచార్య వి.నాగ ప్రసాద్ నాయుడు, ఓటీపీఆర్ డైరెక్టర్ ఆచార్య బి.దుర్గాప్రసాదు, అనంతపురం ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.చెన్న రెడ్డి, పులివెందుల ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఇ.అరుణకాంతి, కలికిరి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.వెంకట ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య టి.త్యాగ రాజన్, అనుబంధ కాలేజీలో స్పోర్ట్స్ శిక్షణాధికారులు పాల్గొన్నారు.

## రోగులకు అన్నదానం..

**విశాలాంధ్ర-గుత్తి:** ప్రభుత్వ ఆస్పత్రిలో శుక్రవారం గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, మండల టీడీపీ ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ ఆదేశాల మేరకు గుత్తి జనసేన పార్టీ వారి ఆధ్వర్యంలో జన సైనికుడు రంగ సహకారంతో గర్భావతులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో చిన్న వెంకటేశులు, పాటేల్ సురేష్, బోయగడ్డ బ్రహ్మయ్య, వెంకటపతి నాయుడు, బసినేపల్లి రంగా, మిద్దె ఓబులేష్, మురళి నాయక్, హసేన్ భాష, ధనుంజయ, గుత్తి మండల కమ్మ సంఘం అధ్యక్షుడు బోర్ వెల్ నాగరాజ్, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయక ప్రతిమలు ప్రకృతి సంపద

**విశాలాంధ్ర-జేఎన్టీయూఏ:** మట్టి వినాయకులు ప్రకృతి సంపాదన కాపాడి.. కాలుష్య రహిత సమాజ నిర్మాణానికి తోడ్పాటును అందిస్తుందని మిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు. శుక్రవారం మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్, మదనపల్లె కళాశాలలో రెస్పాన్సిబుల్ క్లబ్ సహకారంతో వినాయక మట్టి విగ్రహ తయారీ పోటీలను నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బొజ్జ గణపయ్యతో నగరాలన్నీ కళకళలాడుతూ ఉంటాయని విగహాలు మాత్రం రకరకాల కెమికల్స్ వాడి సహజ వనరులను దుర్వినియోగం చేయవద్దని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఆర్ క్లబ్ కో-ఆర్డినేటర్ షాఈజ్ అహమ్మద్, మ్యాథ్స్ విభాగాధిపతి డాక్టర్ రమేష్ రెడ్డి, ఇంగ్లీష్ విభాగాధిపతి డాక్టర్ సమీనా, ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ పవన్ కుమార్‌లు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా వినాయక చవితి నిర్వహించండి

**విశాలాంధ్ర-గుడిబండ:** పోలీస్ స్టేషన్ ఆవరణంలో మడకశిర సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్ మండలంలోని వినాయక చవితి నిర్వహకులు, పలువురు సర్పంచ్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి నిర్వహించే నిర్వాహకులు గ్రామాలలో ప్రశాంతంగా వినాయక నిమజ్జనం చేయాలని కోరారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠినచర్యలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్ర మంలో గుడిబండ సబ్ ఇన్స్పెక్టర్ అన్యంముని ప్రతాప్, కానిస్టేబుల్‌లు మహమ్మద్ రఫీ, ఆదిశేఖర్, సర్పంచులు డీఎల్ యంజారేగౌడ్ ,తిప్పే స్వామి, జగదాంబ కృష్ణప్ప, కవిత, ఓబన్న, వినాయక చవితి నిర్వహకులు పాల్గొన్నారు.

## పర్యావరణం కోసం బట్ట బ్యాగులు పంపిణీ

**విశాలాంధ్ర-పెనుకొండ:** మండలంలోని గోనిపేట గ్రామం నందు శుక్రవారం పర్యావరణసబ్ కమిటీ అధ్వరంలో ప్లాస్టిక్ వాడటం వలన భవిష్యత్ తరాలకు, భూమికి జరిగే నష్టాలను తెలియజేశారు. పర్యావరణాన్ని పరిరక్షించు కోవడం అందరి బాధ్యతగా భావించి ప్లాస్టిక్ సంచులు, ప్లాస్టిక్ వస్తువులు వాడటం మానేయాలని సూచించారు.

## నిబంధనలు తప్పనిసరిగా పాటించండి

**విశాలాంధ్ర-కొత్తచెరువు:** మండల వ్యాప్తంగా గ్రామాల్లో వినాయక చవితి పండుగ సందర్భంగా విగ్రహాలు ఏర్పాటు చేసే వారు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని తహశీల్దార్ నాగరాజు, సీఐ ఇందిరాలు తెలిపారు. కొత్త చెరువులోనే సత్యసాయి భజన మందిరంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వినాయక మండపాలు ఏర్పాటు చేసుకునే వారు కమిటీలు ఏర్పాటు చేసుకుని దరఖాస్తులు చేసుకోవాలన్నారు. నిమజ్జనం పూర్తి అయ్యే అంతవరకు ఏవైనా సంఘటనలు జరిగితే వాటికి వారే బాధ్యత వహించాలన్నారు. నిమజ్జనం రోజు తమ కేటాయించిన దారుల గుండా నిమజ్జనానికి వెళ్లాలన్నారు. నిమజ్జనానికి వెళ్లేటప్పుడు పోలీస్ బందోబస్తు కూడా ఉంటుందన్నారు. ఈ పండుగ వేడుకలను ప్రశాంతంగా నిర్వహించు కోవాలన్నారు. కార్యక్రమంలో వీఆర్వోలు వేణు, శ్రీనివాసులు, పోలీసులు ఉదయ్, హర్ష, భాస్కర్, గురుమూర్తి పాల్గొన్నారు.

## ప్రశాంతంగా గణేష్ ఉత్సవాలను జరుపుకోండి...ఎస్సై వీరేష్

**విశాలాంధ్ర-అగళి:** వినాయక చవిని పురస్కరించుకొని మండలంలో గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఎస్ఐ వీరేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై గణపతి సంఘాల యువకుకు అవగా హన కల్పించారు. వినాయకుని నిమజ్జన కార్యక్రమంలో నిమజ్జనానికి ఎక్కువ మంది ట్రాక్టర్లలో వెళ్లకూడదని, మండలంలో ఎక్కడా అవాంఛనీయ సంఘట నలు చోటు చేసుకోకుండా ఘర్షణలుకు చోటు లేకుండా ప్రశాంతంగా గణేష్ ఉత్సవాలను నిర్వహించుకోవాలన్నారు.

## మట్టి వినాయకుల పంపిణీ

**విశాలాంధ్ర-పామిడి:** మట్టి వినాయకులను పూజించడం వల్ల పర్యావరణం బాగుంటుందని జనసేన నాయకుడు ధనుంజయ అన్నారు. వినాయక చవితిని పురస్కరించుకుని శుక్రవారం పామిడి జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఎద్దులపల్లి రోడ్డు అంబేద్కర్ విగ్రహం దగ్గర వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జన సైనికులు వేణుగోపాల్, జగదీష్, లాలుస్వామి, రోషన్, జమీర్, శిక్షావలి, ఖాజావలి, శరత్‌బాబు, భాస్కర్‌గౌడ్, ఆఫ్జల్ అర్జున్, రామాంజనేయులు, పాల్గొన్నారు.

## సీఐని సన్మానించిన టీడీపీ నాయకులు

**విశాలాంధ్ర-శింగనమల :** సీఐగా బాధ్యతలు స్వీకరించిన కౌలుట్లయ్యను టీడీపీ అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో దేగల శ్రీనివాసులు జిల్లా బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి కోయగూర పెద్దన్న, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మొండిపోగుల స్వామి, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు తరిమెల చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## బ్యూటిషన్ టైలరింగ్ శిక్షణ కేంద్రాల ప్రారంభోత్సవం ..

**విశాలాంధ్ర-పామిడి:** పామిడి పట్టణ పరిధిలోని అంబేద్కర్ భవనంలో జన శిక్షణ సంస్థాన్ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం బ్యూటిషన్ టైలరింగ్ శిక్షణ కేంద్రాలను ప్రారంభించారు. గర్భవతులకు శ్రీమంతం కార్యక్రమం, ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన, పౌష్టికారా ఎగ్జిబిషన్ సిడిపిఓ ఢిల్లీశ్వరి ఏర్పాటు చేశారు.మహిళలు బ్యూటీషియన్ టైలరింగ్ కోర్సులో శిక్షణ పొంది స్వయం ఉపాధితో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, కూటమి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని అంగన్వాడి సెంటర్లకు ప్రభుత్వ స్థలం కేటాయిస్తామని టీడీపీ పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ నాగమణి, సూపర్వైజర్ లక్ష్మీనారాయణమ్మ, టిడిపి నాయకులు ఆర్ఆర్ రమేష్, బొల్లు శ్రీనివాసరెడ్డి, ప్రభాకర్ చౌదరి, జింకల సంజీవ్ కుమార్, టీచర్ రామాంజనేయులు, రాజేష్ నాయక్, మంద్ల శ్రీనివాసులు, అమాలిగోపాల్, రంగస్వామి యాదవ్, బొమ్మ మోహన్, రఫీ, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు విరాళం అందించడం అభినందనీయం

**విశాలాంధ్ర- అనంతపురం :** విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు విరాళం అందించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమాం అన్నారు. పెద్దపప్పూరులోని శ్రీ సాయిరాం ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థుల ద్వారా విజయవాడ వరద బాధితులకోసం విరాళాలు వసూలు చేయగా, వసూలు చేసిన రూ.30,159 శుక్రవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో కరస్పాండెంట్ మదన్ మోహన్ రెడ్డి చేతులమీదుగా ఆ మొత్తాన్ని జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు విరాళం అందించడం ఎంతో గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయిరాం ఇంగ్లీష్ మీడియం పాఠశాల హెచ్ఎం మల్లీశ్వరి, ఇన్చార్జిలు రామాంజినేయులు, గిరి, ఉపాధ్యాయులు భాస్కర్, అనంతయ్య, బాలాజీ, అంపయ్య, రమేష్, పీరా, బాష, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ వరదల్లో సహాయక చర్యలు..

### హిందూపురం మున్సిపల్ యంత్రాంగం

**విశాలాంధ్ర-హిందూపురం :** ఇటీవల విజయవాడలో సంభవించిన వరదల విపత్తులో నివారణ చర్యల్లో భాగంగా, ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాలతో హిందూపురం మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి నేతృత్వంలో వందమంది పైగా మున్సిపల్ కార్మికులు, సిబ్బందితో విజయవాడలో గత రోజులు నుండి విస్తృత సేవలను అందిస్తున్నారు. విజయవాడలోని, అయోధ్యా నగరందు అనేక ఇళ్ళల్లో బురదమయం అవడం, వీధులలో నీటితో నిండి ఉండడంతో, వీధుల్లో ఇళ్లలో ఉన్న నీళ్లను కాలువ ద్వారా బయటికి పంపించడం, ఫైర్ ఇంజన్ ద్వారా బురద పేరుకుపోయిన ఇళ్లను శుభ్రం చేయించడం, ఇంళ్ళలో ఉన్న మట్టిని, బురదను, నీటిని తొలగించే కార్యక్రమాలతో పాటు పారిశుధ్య పనులు వేగవంతం చేస్తున్నారు. పూర్తిస్థాయిలో నివాసాలు శుభ్ర పరచడానికి మూడు నాలుగు రోజులు సమయం పడుతుందని, ముఖ్యమంత్రి స్వయంగా విజయవాడలో మఖాం వేసి, రాత్రి భవన్లో సహాయక చర్యలు పర్యవేక్షిస్తున్నారని, హిందూపురం మున్సిపల్ సిబ్బంది, విజయవాడ వరద బీభత్సంలో శక్తివంచన లేకుండా విధులు నిర్వర్తిస్తుండడం సంతృప్తినిస్తుందని, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు.

## వినాయక మండపాలకు అనుమతులు తప్పనిసరి..

### బుక్కపట్నం సిఐ సురేష్..

**విశాలాంధ్ర-బుక్కపట్నం :** వినాయక మండపాలు ఏర్పాటు చేసుకునేవారు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని పుట్టపర్తి రూరల్ సీఐ సురేష్ అన్నారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ నందు వినాయక మండపాల నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక మండపాలు ఏర్పాటు చేసేవారు పోలీసుల నియమ నిబంధనలను పాటించాలని, ప్రశాంత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని తెలిపారు. మండపాల వద్ద అన్ని జాగ్రత్తలు పాటించాలని, ఇతరులకు ఇబ్బంది కలిగించకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు మస్తాన్, రమణ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## హోరాహోరీగా క్రికెట్ టోర్నమెంట్

**విశాలాంధ్ర-ధర్మవరం:** ధర్మవరం పట్టణంలోని ఆర్డీటీ మైదానంలో జరుగు తున్న శ్రీ అటల్ బిహారి వాజ్‌పాయ్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు హెరాహెరీగా సాగుతున్నాయి. రెండోరోజు జరిగిన ఐదు మ్యాచు ల్లో పది జట్లు పాల్గొన్నాయి. మొదటి మ్యాచ్ బిగ్ డాడీ ధర్మవరంకి ఎలెవన్ లగాన్స్ మధ్య జరిగగా బిగ్ డాడీ ధర్మవరం మీద ఎలెవన్ లగాన్స్ 7 వికెట్ల తేడాతో గెలుపొందారు. రెండో మ్యాచ్ రొద్దం టీంకి ఆర్కే 11 టీంకి మధ్య జర్గగా ఆర్కే 11 టీం మీద రొద్దం టీం 51 పరుగుల తేడాతో గెలు పొందింది. మూడవ మ్యాచ్ రొల్ల టీచర్స్ టీంకి స్పార్టనస్ టీం మధ్య జరిగగా రొళ్ల టీచర్స్ మీద స్పార్టనస్ టీం 7 వికెట్ల తేడాతో గెలుపొందింది. నాలుగవ మ్యాచ్ ఎగ్ రైస్ పీటీపీ టీంకి ధర్మవరం వన్ టౌన్ పీసీకి మధ్య జరగగా ధర్మవరం వన్ టౌన్ పిసి మీద ఎగ్ రైస్ పిటిపి టీం 13 పరుగుల తేడాతో గెలుపొందింది. ఐదో మ్యాచ్ పోట్లమర్రి టీంకి ధర్మ వరం కట్టే కింగ్స్ టీం మధ్య జర్గ్గా పోట్లమర్రి టీం మీద ధర్మవరం కట్టే కింగ్స్ టీం 27 పరుగుల తేడాతో గెలు పొందింది. ఈ ఐదు మ్యాచుల్లో ప్రతిభను చూపిన ఎలెవన్ లగాన్స్ బుర్ర బాబు, రొద్దం రాజేష్, స్పార్టనస్ సోము శేఖర్, ఎగ్ రైస్ పీటీపీ పీ భరత్, ధర్మవరం కట్టే కింగ్స్ పెద్దన్న అనే ఐదుగురు ఆటగాళ్లకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. హరీష్, బీజేపీ నాయకులు డోలా రాజారెడ్డి, డి.చెర్లోపల్లి నారాయణస్వామి, అంబటి సతీష్, ఎర్రజోడు లోకేష్, జింక చంద్ర తదితరులు పాల్గొన్నారు.